# స్వశక్తితో ఎదిగిన వంగవీటి రంగా





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 27 డిసెంబరు 2024 | పేజీలు 8


# తుగ్లక్ చర్యల్లో మరో మైలురాయి దాటిన జగన్‌రెడ్డి

**తాను పెంచిన విద్యుత్ చార్జీలపైనే ధర్నాకు పిలుపు - ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్‌రెడ్డిదే**

**సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలు - జగన్ హయాంలోనే ఏపీ జెన్‌కో సర్వనాశనం**

**పీపీఏల రద్దు, సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం**

**చార్జీలు పెంచాలని రెండేళ్ల క్రితమే ఈఆర్సీని కోరిన జగన్‌రెడ్డి - ప్రజలను తప్పుదోవ పట్టించి కూటమి ప్రభుత్వంపై నిందలు**

**జగన్ హయాంలోనే వసూళ్లకు అనుమతి కోరిన డిస్కంలు - వాయిదా వేస్తూ కమిషన్ ముగిసే ముందుగా వసూళ్లకు ఆదేశాలు**

**విలేకరుల సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



సూర్యప్రతినిధి, ఒంగోలు

తుగ్లక్ చర్యల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ మరో మైలురాయిని దాటారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. జగన్ తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునివ్వడంపై ఆయన ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్‌కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారనుకుంటే ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారని దుయ్యబట్టారు. 2019లో తెలుగుదేశం మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్‌రెడ్డికి అప్పగిస్తే ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు జగన్‌రెడ్డి విద్యుత్ లోటును సృష్టించినట్లు చెప్పారు. పీపీఏలను రద్దు చేయడంతో పాటు సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను రాష్ట్రం కోల్పోయేలా చేశారని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన


మిగతా 3లో


**జగన్ అవినీతి వల్ల**
**విద్యుత్తు భారాలు రూ.1,29,000 కోట్లు**

| నెం | వివరాలు | (రూ.కోట్లలో) |
|---|---|---|
| 1. | వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం | 32,166 |
| 2. | విద్యుత్ సంస్థలపై పెరిగిన అప్పులు | 49,596 |
| | మొత్తం | 81,768 |
| నెం | జగన్ అవినీతి, అసమర్థతతో జరిగిన నష్టం | (రూ. కోట్లలో) |
| 1. | విటీపీఎస్, కృష్ణపట్నం ప్లాంట్ల ఏర్పాటులో జాప్యంతో నష్టం | 12,818 |
| 2. | పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు జాప్యంతో నష్టం | 4,737 |
| 3. | స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లతో నష్టం | 2,691 |
| 4. | ఏడాదికి 7000 మెగావాట్ల సోలార్ పవర్ (సెకి) నష్టం | 3,850 |
| 5. | అప్పులపై వడ్డీ భారం | 10,892 |
| 6. | ఏపీ డీస్కంలు, ఏపీపీడీసీఎల్ నిర్వహణ వైఫల్యాలతో నష్టం | 9,618 |
| 7. | జెన్‌కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్ల నష్టం | 3,135 |
| | మొత్తం | 47,741 |
| | అసలు మొత్తం | 1,29,503 |

ఆధారం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శ్వేతపత్రం

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**దెబ్బతిన్న వరి, మిర్చి, మొక్కజొన్న పంటలు పరిశీలించిన కలెక్టర్, ఎరిక్షన్‌బాబు**

**ఎండూరివారిపాలెం సదస్సులో కలెక్టర్ తమీమ్ అన్సారియా**



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్ : గ్రామస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని, ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం ఎండూరివారిపాలెం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సునకు కలెక్టర్ తమీమ్ అన్సారియా హాజరై వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించి అర్జీ వారీగా పరిశీలన చేసి, పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో


మిగతా 3లో


# పంటలను ముంచిన వర్షం

సూర్య ప్రతినిధి, ఒంగోలు

ఆరుగాలం కష్టించి పంటలు పండించిన అన్నదాతలకు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో విలవిలలాడుతున్నారు. పంట చేతికి వచ్చిన సమయానికి కురిసిన వర్షం దెబ్బకు లబోదిబోమంటున్నారు. చేతికి రావలసిన పంటలు నీట మునగడంతో ఆవేదన చెందుతున్నారు. కురిచేడు మండలంలోని ఆవులమంద గ్రామంలో మిరప, వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు దిక్కుతోచని దయనీయ స్థితిలో పడ్డారు. అప్పుల పాలు చేసి సాగు చేశామని పంట చేతికందే


మిగతా 3లో




**ఆవులమందలో తడిసిన మిరప**

**వడ్లకు మొలకలు.. ఆవేదనలో రైతులు**

**ప్రభుత్వం ఆదుకోవాలని వినతి**






# అర్జీదారుల్లో ఆనందం నింపుతాం

**భూ సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం**

**బోడపాడు రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**ఎమ్మెల్యే కందులతో కలిసి గృహ నిర్మాణ కాలనీ సందర్శన**

# సమన్వయంతో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలి

**ఒంగోలు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: అధికార యంత్రాంగం సమన్వయంతో అభివృద్ధి పనులను ముమ్మరం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల సూచించారు. గురువారం ఒంగోలులోని ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికార యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి




సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## వంగవీటి రంగా వర్ధంతి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి పేదప్రజల ఇళ్లపట్టాల కోసం నిరాహారదీక్ష చేస్తూ దుండగుల దాడిలో వీరమరణం పొందిన మహనీయుడు శ్రీ వంగవీటి మోహనరంగా అని స్థానిక నాయకుడు కొలసాని కోటేశ్వరరావు అన్నారు. వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి వేడుకలు మండలంలోని కూచినపడి గ్రామంలో కాపుయువత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో తోటవెం కటరామారావు, గాదే శ్రీనివాసరావు, నల్లపాటి ఎల్లయ్య, సర్పంచ్ బేతపూడి రామారావు, అన్నపురెడ్డిపున్నారావు, గాదేశ్రీను, తోట రమేష్, అన్నపురెడ్డి తాతారావు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని జనసేన పార్టీ నాయకులు, జర్నలిస్ట్ అల్లంశెట్టి నరేష్ బాబు అన్నారు. మండలంలోని ఉప్పూడి పంచాయతీ ఊలుపాలెం గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దోనేపూడి మోహనరావు కుటుంబాన్ని అయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో మోహన్ రావుకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైందన్నారు. ప్రమాదంలో చిన్న పిల్లలతో, కట్టుబట్టలు, మోహనరావు కుటుంభం బయటపడి ప్రాణాలు దక్కించుకున్నారు. మోహనరావు కుటుంబానికి రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసారు. బాధిత కుటుంబానికి జనసేన పార్టీగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## శంకరన్ విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు ముదావహం: పిసి సాయిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బీసీ సంక్షేమ హాస్టల్లలో ఐఏఎస్ గాంధీ శంకరన్ పేరిట విజ్ఞాన కేంద్రాలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ముదావహం అన్నారు ఎస్ ఆర్ శంకరన్ మెమోరియల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ బి సి సాయిబాబు. నేటి తరం శంకరన్ ను ఆదర్శంగా తీసుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. ఆయన నీతి,నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరత లను విద్యార్థి లోకం గుర్తించి, ఆయన నుండి స్ఫూర్తి పొందాలని. ఆయన జీవితం పై పాఠ్యపుస్తకాలలో కూడా పాఠాలు ప్రవేశపెట్టడం ఎంతో ఉపయోగకరం. శంకరన్ ఆచరించి చూపిన సుపరిపాలన సూత్రాలను కూడా ప్రభుత్వాలు ముందుకు తీసుకువెళ్లడం ఎంతైనా అవసరం అని తెలియజేశారు.

## సబ్ సెంటర్‌ను పరిశీలించిన ఎంపీపీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలములోని పెదపులివర్రు గ్రామములోని సబ్ సెంటర్ ను మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలితామల్లేశ్వరరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.రిజిష్టరును పరిశీలన చేశారు.స్కూల్ పిల్లలకు సంబంధించిన ఐరన్ టాబ్లెట్స్,బెండ్జోన్ టాబ్లెట్స్ ను పరిశీలించారు.ప్రతి గురువారం క్రమ తప్పకుండా స్కూల్ పిల్లలకు ఇవ్వవలసిన మెడిసిన్ ను క్రమము తప్పకుండా చూడాలని సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమములో ఎమ్మెల్ హెచ్పీలు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో డిసెంబర్ 26 న గురువారం పోలీస్ అధికారులు వారి పరిధిలోని ప్రజలకు హెల్మెట్ ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారిని హెల్మెట్ ఏ విధంగా రక్షిస్తుంది, హెల్మెట్ ధరించకపోతే వారి పరిస్థితి ఏ విధంగా ఉంటుంది అనే విషయాలను వినూత్నంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎదుటి వారి నిర్లక్ష్యం వల్లో (లేక) స్వీయ తప్పిదాల వలనో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారే మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు. రోడ్డు ప్రమాదాలు ఒక్కరినే బలిగొనవు మొత్తం కుటుంబాన్నే చిన్న బిన్నం చేస్తాయన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబ పరిస్థితి వర్ణనాతీతమన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను నిత్యం కళ్లముందు చూస్తూనే ఉంటున్నప్పటికీ హెల్మెట్ దరించడంలో ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పోలీసులు విధించే జరిమానాలకు భయపడి చాలా మంది హెల్మెట్‌ను కొంటున్నా వాటిని వినియోగించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. చిన్నపాటి దూరమైనప్పటికీ ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు తుచా తప్పకుండా హెల్మెట్ ధరించిడం ద్వారా ప్రమాదాల సమయంలో చాల వరకు సురక్షితంగా బయట పడే అవకాశం ఉందన్నారు. ఇంటి వద్ద మన కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని గుర్తించుకోవాలని ఎస్పీ సూచించారు.

# రంగా ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: వంగవీటి మోహనరంగా ఆశయాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు అన్నారు. గురువారం స్వర్గీయ వంగవీటి మోహనరంగా 36 వ వర్థంతి సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు. దళిత, బడుగు, బలహీనవర్గాల సమస్యలపై నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు రంగా అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా విజయవాడలో ఉన్న కార్మికుల సమస్యలపై పోరాడిన యోధుడని గుర్తు చేసుకున్నారు. భూమి లేనివారికి భూ పంపిణీ, చెయ్యాలని, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం పోలీసు క్రూరత్వానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు చేశారని చెప్పారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పట్టాభి రామారావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, వడ్డీ వారి పాలెం సర్పంచ్ వడ్డీ లక్ష్మాజీ, బిజెపి నాయకులు రామరాజు,పిన్ని సాంబశివ రావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కార్యకర్తలు పోరుబాట సాగించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అమరులైన కమ్యూనిస్టుల పోరాటాలను,త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పార్టీ కార్యకర్తలు, నాయకులు పోరుబాట సాగించాలని సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ,బండారు శ్రీనివాసరావు లు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతోత్సవాలను పురస్కరించుకుని గురువారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సిపిఐ కార్యాలయం వద్ద కమ్యూనిస్టు పార్టీ అభిమాని కె.వీర మోహనరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బాలాజీ, శ్రీనివాసరావులు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 కాన్పూర్ లో ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ రైతాంగ,కార్మిక, ఉద్యోగ, పేద ప్రజల కోసం ఎన్నో త్యాగాలను చేసిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న రోజుల్లో ఉద్యమించాలని బాలాజీ, శ్రీనివాసరావులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు, నాగరాజు,దార్షిక్ పాల్గొన్నారు.

# వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రంగా వర్ధంతి





రేపల్లే, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి నిస్వార్థపరుడు వంగవీటి మోహనరంగా ఆశయాలు ఎంతో గొప్ప వని మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ అన్నారు. గురువారం వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సందర్భంగా అంకమ్మ చెట్టు వద్ద గల రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుజ్జర్లమూడి మాట్లాడుతూ నిరంతరం పేదల కోసం తపించిన మహనీయులు వంగవీటి రంగా అని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరం అయినప్పటికీ ఆయన ఆశయాల కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు,వైఎస్సార్ పార్టీ నాయకులు చిత్రాల ఒబేద్,చిమటా బాలాజీ, అబ్దుల్ ఖుద్దుస్, వైఎస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సమస్యల పోరాటాల చిరునామా వంగవీటి రంగా: తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వంగవీటి మోహన రంగా 36 వ వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణం భీమవారిపాలెం లోని రంగా విగ్రహానికి తోట కృష్ణా, గుర్రంకొండ సురేష్, అలపర్తి శ్రీనివాసరావు మొదలగు వారితో కలిసి ఘనమైన నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వెలుగొంది, వారి అభివృద్ధి కోసం అనునిత్యం పరితపిస్తూ అశువులు బాసిన మహెూన్నతమైన వ్యక్తి స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. శాసనసభ్యునిగా ప్రజా నాయకునిగా ఉంటూ కూడా పేదల పక్షాన పోరాటాలకు చిరునామాగా నిలిచిన ఏకైక వ్యక్తి వంగవీటి అని తెలియ జేశారు. 26 డిసెంబర్ 1988 వ తేదీన పేదల కోసం దీక్ష చేపట్టిన వంగవీటి రంగాను కొంత మంది దొడ్డి దారిన వచ్చి హతమార్చడం హేయమైన చర్య అని అన్నారు. ఆపద్బాంధవుడిగా నిరుపేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వంగవీటి మోహన రంగా లేని లోటు తీర్చలేనిది అని తన సంతాపాన్ని వ్యక్త పరిచారు. పలువురు వక్తలు వంగవీటి ఘన చరిత్ర గురించి వివరించారు. అంతిమంగా వంగవీటి మోహన రంగా కి జోహార్లు అర్పించారు.

## ప్రమాద బాధితులకు అండగా జేజేఎఫ్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల చీరాల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపట్ల పట్టణానికి చెందిన ఆనంద్ నగర్ వాస్తవ్యుడు కుటుంబ సమేతంగా క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని వస్త్రాలు కొనుగోలు చేయుటకు చీరాల వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఆరితోటి ప్రవీణ్ కుమార్ కు భార్యకు గాయాలు కాగా వాళ్ళ కుమారుడు ఘటనా స్థలంలోనే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ప్రవీణ్ కుమార్ ను అత్యవసర వైద్య సేవల నిమిత్తం గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో బాపట్ల జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వైద్య ఖర్చు నిమిత్తం గురువారం వారి కుటుంబ సభ్యులకు రు.11,500 ఆర్థిక సాయం చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. హాయ్ అందించిన వారిలో జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు చెల్లి అశోక్ కుమార్, కాండ్రు శ్రీకాంత్, స్టాలిన్, జంగం దాసు, పెరికల బాబు, కత్తి రాజు తదితరులు ఉన్నారు.

## 100 మంది విద్యార్థులకు బహుమతి ప్రధానం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: క్రిస్టమస్ సందర్భంగా అద్దేపల్లి గ్రామంలోని లూథరన్ చర్చి నందు క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా చర్చి ఫాదర్ మద్దిరాల ఆనందరావు ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. కోలాట కార్యక్రమం,చిన్నపిల్లలచే నాటక ప్రదర్శనలు,క్రీస్తు పాటలకు నృత్యాలు వంటి కార్యక్రమాలలో పాల్గొన్న 100 మంది సండేస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. బహుమతులను అద్దేపల్లి గ్రామానికి చెందిన దాసరి యస్సయ్య కుమారుడు దాసరి కిరణ్ బాబు కోడలు మనోజ్ లు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి గ్రామ సంఘ పెద్దలు,స్త్రీల సమాజం,సంఘం మహిళలు పాల్గొన్నారు.

## తర్లుపాడులో పొలం పిలుస్తుంది



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం నందు మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం 4 రోజుల నుండి వర్షం వలన ఉన్న మంగు వాతావరణం వలన శనగ పంట నందు రబ్బరుపురుగు ఉధృతి ఎక్కువగును. దీని నివారణకు ఫార్మర్ చార్ట్ ఆప్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గోవింద్, రైతులు పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**మొదటి పేజీ తరువాయి** భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు సంబంధించిన భూ సంబంధ సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుని వాటినీ పరిష్కారం అయ్యే విధంగా రెవెన్యూ



అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీకి ఎండార్స్మెంట్ ఇవ్వడంతో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో వరి, మిర్చి, మొక్కజొన్న పంట దెబ్బతిందని, ఆదుకోవాలని రైతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయడం జరిగింది.

### వర్షాలు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన

జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే దెబ్బతిన్న వరి, మిర్చి, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి ఎరిక్షన్ బాబు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను డిఎస్పీ తనిఖీ




మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివా సరావు గురువారం మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల కేసుల పూర్వాపరాల ఫైళ్లు తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను శుభ్రతను చూస్తూ స్టేషన్ లోపలికి వెళ్లారు. కార్యాలయంలో అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం డిఎస్పీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సూచన మేరకు వాహనదారులు ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, చిన్నపిల్లలను, యుక్త వయసు పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తతో గమనించాలన్నారు. ఇటీవల కాలంలో పెరుగుతున్నటువంటి గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకారం అందించాలని, సైబర్ నేరాలు జరిగిన వెంటనే క్షణాల్లో 1930కి ఫోన్ చేయటం వలన ఆ డబ్బులు తిరిగి వాపస్ కావటానికి అవకాశం ఉంటాయని దానిపై ప్రజలకు అవగాహన నిమిత్తం పత్రికా సోదరులు సహకరించాలన్నారు. సీఐ శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు కోడి పందాలు, పలు రకాల జూదములు జరుగుతున్నాయని ఏదైనా సమాచారం మీ దృష్టికి వస్తే, ఆ సమా చారాన్ని వెంటనే స్టేషన్ ఎస్సైకి గాని, నాకు గాని తెలియపరిచి ప్రజలకు మంచి చేయుటలో పత్రికా సోదరులు సహకరించాలని కోరారు.

## రైతు సమస్యలపై రెవెన్యూ సదస్సులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంత పురం గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు మన కూటమి ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకున్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రైతు సమస్యను పరిష్కరించేందుకు అధికారులు పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం అర్జీలు 86 ఆన్లైన్ కొరకు-26 ఇతరుల పేరు తొలగించుటకు -2 పోర్టింగ్ కొరకు 7 వ్యవసాయ భూమి కొరకు 45 నివేశ స్థలం కొసం 4 డిస్ప్యూట్ రిజిస్టర్‌లో నమోదు కొరకు 1 దేవాదాయ శాఖ వారి అర్జీ 1 వెరసి 86 అర్జీలు వచ్చాయి. గ్రామ సభకు తహసీల్దార్ దిలీప్ కుమార్, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి కాశయ్య గ్రామసర్వే అధికారి పులి బ్రహ్మయ్య, దేవాదాయ శాఖ ఇఒ శంకర్, సర్పంచ్ సానికొమ్ము మధుసూదరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ సలికినీడి రాజేష్, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కూరకు బాలనారాయణ, దేవిరెడ్డి రఘునాథ కాశిరెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, మువ్వా రంగసాయి యాదవ్, సానికొమ్ము ఆంజనేయరెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, నాగురు కోటయ్య, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## తుగ్లక్ చర్యల్లో మరో మైలురాయి దాటిన జగన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి** ఏపీ జెన్‌కోను జగన్‌రెడ్డి సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల విద్యుత్ అవసరాలు పేరు చెప్పి విచ్చలవిడిగా విజయసాయిరెడ్డి అండ్ కో నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగ నాశనానికి పునాది వేశారన్నారు. యూనిట్ ధర రూ.5కు అందుబాటులో ఉన్నా కానీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో యూనిట్‌ను రూ. 8 నుంచి రూ. 14 వరకు జగన్‌రెడ్డి అండ్ బ్యాచ్ కొనుగోలు చేసిందని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపునకు కేవలం జగన్‌రెడ్డి అవినీతి, కక్ష సాధింపు, స్వార్థ రాజకీయాలే కారణమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాపాలుగా మారి ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారంగా మారాయని తెలియజేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొనుగోళ్లు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడే జగన్‌రెడ్డి ఈఆర్సీని కోరారని గుర్తు చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 2021-2022కి ఏపిఈఆర్సీ ఆమోదించిన ట్రూ అప్ ఛార్జీలు రూ.3,082 కోట్లను జగన్‌రెడ్డి హయాంలోనే వేసి ప్రజల రక్తం తాగారని విమర్శించారు. తరువాత 2022-2023కి ఏపిఈఆర్సీ ఆమోదించిన ట్రూ అప్ ఛార్జీలు రూ.6,073 కోట్లను, 2023-2024కి ఏపిఈఆర్సీ ఆమోదించిన ట్రూ అప్ ఛార్జీలు రూ. 9,412 కోట్లను జగన్‌రెడ్డి హయాంలోనే ప్రజలపై విధించాల్సి ఉండగా ఎన్నికల ముందు ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని వాయిదా ల పర్వంతో కమిషన్ రద్దయ్యే వారం ముందు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. జగన్ రెడ్డి గద్దె దిగినా గానీ ఆయన చేసిన పాపాల కారణంగా ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇలా జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతిపాదించిన విద్యుత్ చార్జీల పెంపుపై ఆ పార్టీ నాయకులు ధర్నాలు చేయాలని జగన్ పిలుపునివ్వడం ముమ్మాటికి తుగ్లక్ చర్య అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలియజేశారు.

## పంటలను ముంచిన వర్షం



**మొదటి పేజీ తరువాయి** సమయంలో ఇలా అయిందని ఆవేదన చెందుతు న్నారు. మిరప,వరి కోసి కళాల మీద వేసి ఉన్నామని ఈ తరుణంలో కురిసిన వర్షాలకు గ్రామంలో మిరప, వరికి నష్టం వాటిల్లిందని రైతులు నక్కా కోటి వీరయ్య, గజ్జల వెంకటేశ్వర్లు, గజ్జల బాల అంకయ్య ఆవేదన చెందుతున్నారు. మిరపకాయలు కోసి ఆర బెట్టేందుకు కల్లాలపై వేసి ఉన్నామని ఈ తరంలో కురిసిన వర్షానికి కాయలు తడవడంతో మిరపకాయల రంగు మారిందన్నారు. వరి కోత దశకు రావడంతో కోసి ఓదెలతో ఉండడంతో కురిసిన వర్షానికి వడ్లకు మొలకలు వచ్చాయన్నారు. అప్పుల పాలు చేసి మరి సాగు చేశామని పంట ఇంటికి వచ్చే సమయంలో ఇలా అయిందని ఆవేదన చెందుతున్నారు.మిరప దిగుబడి బాగా ఉందనుకున్న తరుణంలో కోసి కల్లాలపై ఉన్న తరుణంలో కురిసిన వర్షానికి తడిసి మిరపకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఏం చేయాలో అర్థం కాక దీనస్థితిలో ఉన్నామన్నారు. మిరప సాగుకు ఎకరానికి మూడు లక్షల దాకా పెట్టుబడి అయిందన్నారు. చేతి కందింది అనుకున్నా తరుణంలో కురిసిన వర్షానికి కళ్లెదుటే చేతికి అందని పరిస్థితి నెలకొంది అని అన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పంటలపై రైతులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు వేసిన పంటలకు తగు జాగ్రత్తలు తీసుకుని నష్టపడకుండా ఉండాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన సిఎస్‌పురం అదేవిధంగా వెంకటాయచెరువు గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వరి, జొన్న, కంది, మినుము పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణ అధికదిగుబడికి పలుసూచనలు చేశారు. రైతులు వేసిన పంటలకు ఈపంట నమోదు భీమా తప్పనిసరి అని ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను రైతులు ఉపయోగించుకోవాలని ఏవో రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏవో సంపత్‌కుమార్, యంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది జి.రామశారద, షేక్ పర్వీన్ బేగం, యం.రవి, నవీన్ కుమార్ రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికై రెవెన్యూ సదస్సు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న గుడిపాడు గ్రామంలో గురువారము తహశీల్దార్ కిన్నెర శాంతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సు నిర్వహిస్తుందని చెప్పారు.రైతులు తమ భూమిలకు సంబంధించి ఏమైనా సమస్య ఉంటే రెవెన్యూ సదస్సులో అర్జీని అందిస్తే భూ సమస్యను పరిష్కరిస్తామన్నారు. సమావేశం వచ్చిన 12అర్జీలను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతులు భూ సమస్యలపై అర్జీ సమర్పించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్. సాలమ్మ, ఎర్రగొండపాలెం తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, రాజబాబు, రైతులు, విఆర్వోలు, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గో సర్వీస్‌పై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆర్‌టిసి కార్గో పార్సిల్ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా డిపో మేనేజర్ యం.సయానా బేగం ఆదేశాల మేరకు కనిగిరి డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ రమేష్ బాబు, డ్రైవరు నాయబ్ రసూల్ బస్సు సర్వీస్ చేసేటప్పుడు ఆర్‌టిసి కార్గో డోర్ డెలివరీ సౌకర్యం గురించి ప్రయాణికులకు తెలిపి వారిని ప్రోత్సహించడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా 80 ప్రధాన పట్టణాలలో డోర్ డెలివరీ సౌకర్యాన్ని ప్రారంభించడం జరిగిందని 80 ప్రధాన పట్టణాల నుండి 50 కిలోల బరువు వరకు 10 కిలోమీటర్ల పరిధిలో డోర్ డెలివరీ సదుపాయం కలదని భద్రంగా సురక్షితంగా మీ ఇంటి కొత్త కే పార్సిల్ వచ్చే సదుపాయం ఉన్నదని వినియోగదారులు, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు.

## కత్తి లలితమ్మకి దద్దాల ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వాలిచర్ల గ్రామంలోనిఎస్సీ కాలనీకి చెందిన కత్తి లలితమ్మ బుధవారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమల వేసి ఘన నివాళు లర్పించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యంగా ఉండాలని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, యఎస్సీ నాయకులు కస్తాల బాలాజీ, సర్పంచ్ సైకం ఏడుకొండలురెడ్డి, గ్రామ సర్పంచ్ కత్తి మరియబాబు, మల్లెల తిరుపతిరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, అట్లా ఏడుకొండలు, నగరకంటి పెద్దన్న, గంగిరెడ్డి నర్సారెడ్డి, గట్లా తిరుపతయ్య, కామన బోయిన పిచ్చయ్య,కత్తి లాజర్,కత్తి అసూర, కత్తి పిచ్చయ్య, కత్తి జాషువ, సాలూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటిషన్ కోర్సులకు శిక్షణ తరగతులు ప్రారంభం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణంలో మహిళలకు ఉచితంగా మూడు నెలల పాటు బ్యూటీషియన్ కోర్సులకు శిక్షణ తరగతులు ఇవ్వనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జె.రవితేజ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15నుండి 45 సంవత్సరాలు వయస్సు గల నిరుద్యోగ మహిళలు ఈఅవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని రవితేజ యాదవ్ కోరారు. వివరాలకు మొబైల్ నెంబర్ 9963 005209ను సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

నున్న కరుణ అను నేను తెలియ జేయునది ఏమనగా బ్యాంకులోన్ పనిమీద తేది. 18-12-2024న ఒంగోలు టౌన్, పి.డి.సి.సి. బ్యాంక్ ప్రక్కన జిరాక్స్ షాపులో ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ తీయించి అక్కడి నుండి ద్విచక్రవాహణంపై మునిసిపల్ ఆఫీసుకు వెళ్తుండగా ఒరిజినల్ దస్తావేజు నెం. 8238/2003 రు (నెల్లూరు ఆర్.ఓ) వున్నకవర్ దారిలో పోయినది. కావున ఎవరికైనను దొరికిన ఎడల సెల్ : 9246435505 కి ఫోన్‌చేసి ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

# మాజీ ఎమ్మెల్యే ‘కదిరి’ భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పామూరు పట్టణం లోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవస్థానంలో గురువారం మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సహకారంతో మాలధారణ స్వాములకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా కదిరిపార్ధసారధి అయ్యప్ప స్వామి, అన్నపూర్ణేశ్వరిదేవీలకు ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం చైర్మన్ గుత్తిరాజా అధ్వర్యంలో అర్చకులు పట్టాభి స్వామి కదిరి పార్ధసారధిని స్వామివారి పట్టువస్త్రం, పూలమాలతో అభినందనలు తెలిపి అయ్యప్పస్వామి దేవస్థానం నిర్వాహకులు మాలధారణ స్వాములు భోజనవితరణ చేసిన మాజీఎమ్మెల్యే కదిరిబాబురావుకు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్ధసారధి వెంట కదిరిరమణ య్య, కె.రాంబాబు, పి.తిరపతయ్య, పి.తిరపతయ్య, చేవూరి రామ కృష్ణ, షేక్ నాయబ్ రసూల్, పలువురు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్ధసారథి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల వైసీపీ ప్రముఖ నాయకులు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి కుమార్తె త్రివేణి ప్రతాప్ రెడ్డిల వివాహం బుధవారం రాత్రి పామూరు పువ్వాడి కళ్యాణ మండపంలో వైభవంగా నిర్వహించారు.వివాహ వేడుకల్లో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని నూతన వధూవరులు త్రివేణి ప్రతాప్‌లను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, వైస్ ఎంపిపి ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, యం.వెంకట నారాయణరెడ్డి, యం.కాశిరెడ్డి, ఎస్పీ నాయుడు, పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల ఉజ్వల భవిత కోసం రామ్‌భూపాల్‌రెడ్డి కృషి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నుండి ఎటువంటి పారితోషకము ఆశించకుండా నిరంతరం పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉజ్వల భవిష్యత్తు కొరకు నిత్యం శ్రమిస్తున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి అందరికీ ఆదర్శం. జిల్లాలోని పేద విద్యార్థులు చదువుకునే గురుకుల పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు తన సొంత నిధులతో సందర్శిస్తూ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించుటకు విద్యార్థులకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో తనదైన శైలిలో శ్రమిస్తున్న రామ్ భూపాల్ రెడ్డిని సంబంధిత అధికారులు అభినందిస్తున్నారు. 64 సంవత్సరాల వయస్సులో విశ్రాంతి తీసుకోకుండా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు కృషి చేస్తున్న రామ్ భూపాల్ రెడ్డి ని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అభినందించారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలు మొత్తం సందర్శించి అక్కడ చదువుకునే పేద బాలికల ఉజ్వల భవిష్యత్తు కొరకు నిరంతరం శ్రమించడం అనేది చాలా అరుదు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి యూనియన్ బ్యాంక్ లక్ష్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహిళల ఆర్థిక అభివృద్ధి ,మహిళా సంఘాల జీవనోపాదుల పెంపుదలే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన లక్ష్యమని రీజనల్ అధికారి టి మాధురి అన్నారు .కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో డ్వాక్ర గ్రూపులకు జీవనోపాదుల రుణాలు నిమిత్తం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రుణ మేల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రీజనల్ అధికారి మాధురి పాల్గొని మాట్లాడుతూ నేటి ఆర్థిక రంగంలో మహిళలు ప్రభుత్వం యొక్క ఆశ మేరకు ప్రతి మహిళా లక్షాధికారి కావాలని సంకల్పంతో బ్యాంకుల ద్వారా అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రతి సంఘానికి 20 లక్షల రూపాయలు తోపాటు మహిళా ఎంటర్ ప్రెన్యూర్ కింద లక్ష రూపాయలుకు తక్కువ ఆదాయం ఉన్న మహిళకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనలతో లఘు పతి దీది గా గుర్తించి వ్యాపార ,సేవా, ఉత్పత్తి రంగాలకు లక్ష నుండి పది లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఐదు కోట్లు రుణ పంపిణీ , కోటి రూపాయలు లఘు పతిధీ ధీ చెక్కులను మహిళలు కు అందజేశారు. కార్యక్ర మంలో బ్రాంచ్ మేనేజర్ కె. మానస,డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ భాను ఫనీంద్ర,ఏ పి ఎమ్ శ్రీనివాస రెడ్డి, సి సి రాఘవ, శివ కుమారి, కోటేశ్వరరావు,ఆర్డీఓ మనోజ్, సిబ్బంది అనీషా,సుష్మ,జగదీష్, రాజమోహన్ రెడ్డి,గోపి,జనక మహారాజ్, డ్వాక్రా యానిమేటర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసనకు తరలి రావాలి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున పర్యవేక్షణలో, ప్రకాశం జిల్లా వైసిపి అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపుదలపై కూటమి ప్రభుత్వ నిరంకుశ తీరుపై నిరసన ర్యాలీ ‘వైయస్సార్సీపి పోరుబాట’ ధర్నా కార్యక్రమం సంతనూతలపాడు మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్ ఎఇ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీల పెంపుదలపై కూటమి ప్రభుత్వ నిరంకుశ తీరుపై నిరసన ర్యాలీ, సమస్యల గురించి విద్యుత్ అధికారులకు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి మద్దిపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అందరూ తప్పక హాజరు కావలసిందిగా మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలు



దర్శి, మేజర్‌న్యూస్: తుగ్లక్ చర్యలలో జగన్ రెడ్డి మరో మైలు రాయి దాటదని, తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపు నివ్వటం తుగ్లక్ చర్యలలో భాగమేనని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.ట్రూ అఫ్ చార్జీల భారం జగన్ రెడ్డిదేనని జగన్ చేసిన పాపలే ప్రజలకు శాపాలుగా మారాయని అన్నారు. పిపిఎలు రద్దు, సోలార్, విండ్ పెట్టుబడుదారుల ను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం అయ్యాడనిన్నారు. సౌర విద్యుత్ ఒప్పందాల లంచాల కేసులో అమెరికాలో అడ్డంగా ఇరుక్కున్నది కాక వైకాపా అధ్యక్షుడు జగన్ పోరుబాట పేరిట దృష్టి మళ్లించేందుకు తిప్పలు పడుతున్నారని మండిపడ్డారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు 13సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, దిగిపోతూ కూడా భారం వేసి, ఆ భారంపై ఇప్పుడు దొంగ దీక్షలకు దిగడమే అందుకు నిదర్శమని ఆయన దుయ్యబట్టారు. క్విడ్ ప్రో కోను విద్యుత్ రంగానికి కూడా విస్తరించి అడ్డగోలుగా దోచుకున్న జగన్ రాష్ట్రానికే తీరని అన్యాయం చేశారని వాపోయారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జీలపై పోరుబాట అన్న వైకాపా నిర్ణయంపై గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జగన్ తీరును డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తూర్పార బట్టారు ఒక్కసారి అధికారం ఇచ్చిన పాపానికి ఒక్కొక్క కుటుంబంపై సగటున రూ.4 వేలు భారం మోపారని, అయిదేళ్లలో ప్రజలపై మొత్తం రూ.20వేల కోట్లు భారం వేసింది మరిచి పోయారా అని నిలదీశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్‌కు మంగళం పాడింది, విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాల్ని 1.14 లక్షల కోట్లకు చేర్చి అప్పుల్లో ముంచి దివాళ తీయించింది ఎవరని సూటిగా ఆమె ప్రశ్నించారు. పరిశ్రమలకు పవర్ హాలిడేలు, రైతులకు వద్దన్నా మీటర్లు పెట్టి విద్యుత్ రంగాన్ని చిమ్మచీకట్లలోకి నెట్టిన వ్యక్తి మళ్లీ అదే ముసుగులో ఆందోళనలకు పిలుపునివ్వడాన్ని ఏమనాలో కూడా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. సరిగ్గా దిగిపోవ డానికి రెండు నెలల ముందు కూడా పన్నెండున్నర వేల కోట్ల రూపాయల భారానికి సంబంధించి నిర్ణయం తీసుకుని, ఆ నెపం కొత్తగా ఏర్పడే ప్రభుత్వంపైకి నెట్టేసిన చావు తెలివితేటలు అందరూ గమనిస్తున్నారని అన్నారు. రాయలసీమలో, సొంత జిల్లా కడపలో పట్టుమని పదిమందిని ఆందోళ నలకు పోగు చేయలేని వ్యక్తి ఇంకా వైకాపా పార్టీని నడపడం, కాపాడుకోవడం కూడా అనుమానంగానే కనిపిస్తోందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిఅన్నారు.

# రూ.7 లక్షల ఎల్‌ఓసిని అందించిన ఎమ్మెల్యే



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం చినపరిమి గ్రామానికి చెందిన కట్టుపల్లి రజనీ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు,సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్(ఎల్ఓసి)చికిత్స కోసం బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ వో సి రూపం లో రూ. 7,00,000లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని కట్టుపల్లి రజనీకి ఎల్ ఓ సి రూపం లో మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు అందించారు.

# సిఎంను కలసిన టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిడిపి రాష్ట్ర పరిశీలకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం బుధవారం సాయంత్రం అమరావతి లోని సెక్రటేరియట్ బ్లాక్-1లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పశ్చిమ ప్రకాశానికి వర ప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు రూ 2,000 కోట్ల నిధులను మంజూరు చేయాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పూర్తిచేసి ఈ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల వాంఛ అయిన మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అలాగే తాను పార్టీ ఆవిర్భావం నుండి గత 42 సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేస్తూ వచ్చానని, దాదాపుగా 40 సార్లు వివిధ అసెంబ్లీ, పార్లమెంటు నియోజక వర్గాలకు పార్టీ పరిశీలకులుగా వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేశానని, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తనకు అవకాశం కల్పించాలని పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.

# 1న వనిత వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో జనవరి 1వ తేదీ సాయంత్రం 5 గంటలకు దర్శనాపురి వనిత వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందని దర్శనాపురి వనిత వాసవి క్లబ్ నూతన అధ్యక్షురాలు దేసు సంధ్యారాణి తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవము మునగా ఆంజనేయులు మునగా నీలిమ, రీజియన్ సెక్రెటరీ కొల్లు సుజాత, జోన్ చైర్మన్ మునగా లక్ష్మీ కుమారిల ఆధ్వర్యంలో జరుగుతుందని సంధ్య రాణి తెలిపారు. గురువారం వాసవి కన్యక పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆహ్వానం పత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శనాపురి వనిత వాసవి క్లబ్ నూతన అధ్యక్షురాలు దేసు సంధ్యారాణి, నూతన ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి సుశీల,నూతన కోశాధికారిగా తెల్లాకుల సత్యలక్ష్మిల పదవులప్రమాణస్వీకారం జరుగుతుందని, వీరితోపాటు కమిటీ మెంబర్లు కూడా ప్రమాణ స్వికారోత్సవం జరుగుతుందని ఈ ప్రమానస్వీకరోత్సవానికి అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని సంధ్య రాణి తెలిపారు. తొలుత నూతన కార్యవర్గం ఆహ్వాన పత్రికలను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారు ముందు పెట్టి పూజా కార్యక్రమం చేసి అనంతరం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఒకటవ తేదీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరిగిన వెంటనే సాయంత్రం ఏడు గంటలకు జబర్దస్త్ టీం వంటలక్క మోహన్ కార్యక్రమం జరుగుతుందని సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శనాపురి వనిత వాసవి క్లబ్ మహిళా సంఘం నాయకులు, కొల్లూరిసుశీల, తెల్లాకుల సత్యలక్ష్మి పోలేపల్లి సౌజన్య, పువ్వాడ అరుణ కుమారి,మహేశ్వరి, అచ్యుతలక్ష్మీ ప్రసన్న, సూరె పద్మావతి, కట్టమూరి ఈశ్వరి, తల్లం సత్యవతి, మునగా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మీ నిర్వాహకం వల్లే రాళ్లపాడు ప్రాజెక్టుకు ఈ పరిస్థితి



**రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు ఎంతో మీకు తెలుసా**

**మీలా అందరూ అవినీతి చేస్తారనుకుంటున్నారా!**

**కనిగిరిలో చేసిన అవినీతి మీ బదిలీకి కారణం కాదా**

**వైకాపాపై విరుచుకుపడ్డ టిడిపి నేతలు**

కందుకూరు, మేజర్‌న్యూస్: మీలా అవినీతి అందరు చేస్తారు అనుకుంటున్నారా, రాళ్లపాడు ప్రాజెక్టు కింద ఎంత ఆయకట్టు ఉందో మీకు తెలుసా, మీ ప్రభుత్వ పాలన నిర్వాకం వల్లే ప్రాజెక్టుకి పరిస్థితి వచ్చింది అంటూ వైకాపాపై కందుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు విరుచుకుని పడ్డారు. టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తీరుపై మండిపడ్డారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేసి మాట్లాడటం వైసీపీ నేతలకు పరిపాటిగా మారిందని విమర్శించారు. ముందుగా రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో ఎన్ని ఎకరాల పొలం ఉందో తెలుసుకోవాలని, హితవు పలికారు. గతంలో అధికారంలో ఉన్న మీ వైసీపీ ప్రభుత్వం వల్లే రాళ్లపాడు ప్రాజెక్టుకు ఈ దుస్థితికి వచ్చిందని విమర్శించారు.. గత ప్రభుత్వంలో మెయింటెనెన్స్‌కు మంజూరు నిధులను పనులు చేయకుండానే మీ పక్కనే తిరిగే మీ వైసీపీ నేతలు దోచుకున్నారని మండిపడ్డారు.వాస్తవాలు తెలుసుకోకుండా ఏదో వచ్చాము ప్రెస్ మీట్ పెట్టాము ఎదుటి వారి మీద బురద చల్లామనే సంస్కృతి మానుకోవాలని తెలిపారు. మీరు బదిలీ పై వచ్చి ఇక్కడ ఎమ్మెల్యే గా పోటీ చేశారు కాబట్టి మీకు వాస్తవాలు తెలిసి ఉండకపోవచ్చు. గత ఐదేళ్లలో రాళ్లపాడు చెరువులో చేపలు పెంచింది మీ వైసీపీ నేతలు కాదా, చేపలుకు ఆహారంగా వ్యర్థాలను చెరువులో వదిలింది మీ నేతలే కదా అని ప్రశ్నించారు. కానీ అది మర్చిపోయి మా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు రాళ్లపాడు ప్రాజెక్టులో చేపలు వదిలి రైతులకు నీళ్లు విడుదల చేయడం లేదని విమర్శించడం ఎంతవరకు సమంజసమని మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్ పై మండిపడ్డారు. కనిగిరి నియోజకవర్గంలో మీరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అవినీతి పనులు అందరికీ తెలుసని, అందరూ కూడా మనలాగనే అవినీతిపరులు ఉంటారు అనుకోవటం మీ అవివేకానికి నిదర్శనమని నాయకులు దుయ్యబట్టారు.



## ఎమ్మెల్యే ఇంటూరిని కలసిన సాగునీటి సంఘం అధ్యక్షులు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ నియోజక వర్గంలో ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు సంఘం అధ్యక్షులుగా ఏలూరి వెంకటేశ్వర్లు,పలుకూరు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా కూనం సుబ్బారెడ్డి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును గురువారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటలకు సాగు గ్రామాలకు తాగునీటి విడుదల లలో కీలక పాత్ర పోషించాలని రైతులు అందరకు మేలు జరిగే విధంగా పనిచేయాలని, పంట కాలువల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో రాళ్లపాడు ఆయకట్టు రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, చివరి ఆయకట్టు వరకు నీరు అందించి పంటలు సమృద్ధిగా పండేందుకు, పంట కాలువల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కందుకూరు పార్టీ అధ్యక్షుడు నార్నె రోశయ్య, బొద్దులూరి కొండలరావు, సోంపల్లి మనోహర్, ఉమ్మనేని సుబ్బారావు, పారా బుచ్చయ్య, టిసి మెంబర్లు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో సిపిఐ పోరాటాలదే కీలకపాత్ర




**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య**

**సిపిఐ శతజయంతి ఉత్సవాలు ప్రారంభం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో భూ పోరాటాల ద్వారా లక్షలాది మంది పేదలకు భూమిని పంపిణీ చేసిన గొప్ప చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ శతజయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముందుగా సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) సిపిఐ జెండాను ఎగురవేశారు. అనంతరం భారీ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుజ్జుల ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి అన్నారు. దేశంలోని 28 రాష్ట్రాలలోని లక్షలాది గ్రామాలలో ఎర్రజెండా వంద సంవత్సరాల పండుగ జరుపుకుంటున్నారన్నారు. సిపిఐటి 100 సంవత్సరాల వీరోచిత పోరాటాల చరిత్ర అన్నారు. యువకులు, విద్యార్థులు, కళాకారులు, రచయితలు, మేధావుల అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలిచి అనేక పోరాటాలు చేసింది సిపిఐ అన్నారు. ప్రశ్నించే తత్వాన్ని నేర్పిన పార్టీ అన్నారు. పార్టీ అధికారంలోకి రాకపోయినప్పటికీ దేశాభివృద్ధిలో పోరాటాల ద్వారా కీలక పాత్ర పోషించింది అన్నారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, జమీందారు వ్యవస్థకు, జాగీరు దారి వ్యవస్థకు వ్యతిరేకంగా నిలిచి అనేక పోరాటాలు చేసిందన్నారు. రానున్న కాలంలో ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు నిర్వహించి దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగపరిరక్షణ సాధిస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ, సిపిఐ రాష్ట్ర నాయకులు పీజే చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించిన సిపిఐ దేశ వ్యాప్తంగా ఏడు లక్షల మంది సభ్యులు ఉన్న పార్టీ అన్నారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, సిపిఐ జిల్లామాజీ కార్యదర్శి వెంకయ్య, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, సీనియర్ అడ్వకేట్ ముదివర్తి రాఘవరావు, నాయకులు కారుమూడి నాగేశ్వరరావు, కే అంజయ్య, ఎంఏ సలార్, సిహెచ్ వెంకటేశ్వర్లు, కే.శుభాన్ నాయుడు, ఎస్‌డి సర్దార్ పాల్గొన్నారు.

## బడిలోనే బంగారు బాల్యం



కనిగిరి, మేజర్‌న్యూస్: బడిలోనే బంగారు బాల్యం ఉంటుందని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగ నగర్ నందు ప్రభుత్వ ఉర్దు ప్రాథమిక పాఠశాలలో కనిగిరి పురపాలక సంఘం బంగారు బాల్యం కమిటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బంగారు బాల్యం - బంగారు ప్రకాశం పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా హక్కు, నాణ్యమైన విద్యను పొందడం బాలల హక్కు అన్నారు. లింగ అసమానత్వం, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు మొదలగు వాటి వలన బంగారు బాల్యం కుంటుపడుతుందని విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మి, జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ విద్యార్థిని యం.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా రాజకీయ జీవితం ఆదర్శం : కంది రవిశంకర్

**- రవిప్రియ మాల్‌లో జరిగిన 36వ వర్ధంతిలో జనసేన నేతలు నివాళి -**

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ రాజకీయ జీవితం ఆదర్శనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త, జనసేన నాయకులు కంది రవి శంకర్ అన్నారు. గురువారం ఒంగోలులోని రవిప్రియ మాల్‌లో రంగా 36వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగా చిత్ర పటానికి కంది రవి శంకర్‌తో పాటు జనసేన నేతలు పూల దండులు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి శంకర్ మాట్లాడుతూ మోహన్ రంగా రాజకీయ జీవితం ప్రజలకు అంకిత చేశారన్నారు. విలువులతో కూడిన రాజకీయాలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆయన ఆశయ సాధనకు పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయిబాబా, జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, జనసేన నాయకులు కాసాని వాసు, తిరుమలశెట్టి వెంకట్రావు, మొహ మ్మద్ యూనిస్, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి జనసేవ శ్రీనివాస్, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, 16వ డివిజన్ అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, 8వ డివిజన్ అధ్యక్షురాలు అనిత, 19వ డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీను, 49వ డివిజన్ అధ్యక్షులు సుధీర్, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 16వ డివిజన్ ఉపాధ్యక్షులు కర్రీ శ్రీకాంత్, జనసేన నాయకులు తాళ్ళూరి సాయి, పోలీరెడ్డి శ్రీనివాసులు, సాయి, మల్లికార్జున, సాయికుమార్, ప్రకాష్, రాజేష్, మణికంత పాల్గొన్నారు.



# రాళ్లపాడు రైతాంగానికి నీరివ్వకుంటే ప్రాజెక్టుపై నిరసన

**కుడి, ఎడమ కాలవలు మరమ్మతులు చేసి నీరందించాలి: మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్**

కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల పైన భారీగా విద్యుత్ చార్జీలు పెంచివారి నడ్డి విరుస్తున్నారని ప్రజలకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట ద్వారా పెంచిన చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం కందుకూరులో భారీ నిరసన ప్రదర్శన చేయనున్నామని మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా రాళ్లపాడు రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర సాగు నీటి ఎద్దడి సమస్యను చూస్తున్నానని. సమస్య తీవ్రత కనుక్కోవాలని ఈరోజు రాళ్లపాడు ఏఈ ని కలిసి వివరణ కోరగా గత సమ్మర్లో గేటు ట్రయల్ వేశామని అంతా బాగానే ఉందని తెలిపారు. ప్రాజెక్టు సమస్యను పరిశీలించడానికి వెళ్ళగా అక్కడ ఉన్న రైతాంగం స్వచ్ఛందంగా వచ్చి రాళ్లపాడు ప్రాజెక్టు చివరి ఆయకట్ట రైతులకు, మెరకగా ఉన్న ప్రాంతానికి నీరు అందటం లేదని ఇది ముమ్మాటికి అధికారులు, రాజకీయ నాయకుల వైఫల్యం అని తెలిపారు. రాళ్లపాడు రైతాంగానికి నీరు అందించకుంటే ప్రాజెక్టు కట్టపైనే రైతులతో కలసి నిరసన తెలియ జేస్తా నని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ప్రాజెక్టు బాట పట్టించి ప్రాజెక్టు వద్దకు రప్పిస్తానని ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆరోపణ చేయటం తప్ప సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో ఏమాత్రం పనిచేయటం లేదని అన్నారు. గేటు పనిచేయకపోవడం వెనక కుట్ర దాగి ఉన్నది అన్నది నిర్వీధాంశము. రెండు అడుగులు లేసిందని ఆర్భాటంగా ప్రచారం చేసుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మరుసటి రోజుకే స్ట్రక్ అయిందని తెలపటం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి అన్నారు.



రాళ్లపాడు రైతాంగానికి మేలు జరగటమే నాకు ముఖ్య ఉద్దేశం దీంట్లో ఎటువంటి రాజకీయాలకు ప్రమేయం లేదని ఈ సందర్భంగా తెలిపారు.

## వంగవీటి మోహన రంగా వర్ధంతి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంల దర్శి రోడ్డులోని శ్రీ సాంబశివ ఇంజనీరింగ్ వర్క్స్ నందు కనిగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విజయవాడ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ స్టేట్ కన్వీనర్ కనిగంటి వెంకటేశ్వర్లు దర్శి నియోజకవర్గ మహిళా కన్వీనర్ మారాబత్తుల సుజాత తాళ్లూరు మండల కన్వీనర్ మారెళ్ళ నరసింహారావు తాళ్లూరు మండల రూరల్ కన్వీనర్ నారిశెట్టి శ్రీను తిరుమల శెట్టి శ్రీను జనసేన నాయకులు తూము రవి కుమార్, తూము లక్ష్మీనారాయణ, సానే అయ్యప్ప, ఆవుల వెంకట్రావు, విజయ్ పాల్గొని వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: చుండూరు మండల జనసేన పార్టీ అద్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామ మూర్తి ఆధ్వర్వములో గురువారం ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి కార్యక్రమానికి బాపట్ల జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.వంగవీటి రంగా గారి విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగా గారు చేసిన సేవలను గుర్తు చేశారు.ఈ రాష్ట్రములో నిజమైన బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి రంగా మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమము లో సర్పంచ్,చుండూరు మండల జనసేన అద్యక్షులు శ్రీరామమూర్తి, చుండూరు మండల బీజేపీ అద్యక్షులు తోట నాగరాజు,సూడా శ్రీను,రామకృష్ణ,రంగా అభిమాన సంఘం నాయకులు మైలా శివయ్య నాయుడు,ఇక్కుర్తి రిషికేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి వర్ధంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని జనసేన పార్టీ బాపట్ల సమన్వయ కర్త నామన శివన్నారాయన అన్నారు.కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో కాపు నాయకులు ,మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా 36 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, పెద్దలు ,యువత పాల్గొన్నారు.

## యెహోషువా కుటుంబంకు ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం మేకలవారిపాలెంకి చెందిన కాగిత యెహోషువ మరణించారు. పేరలి నరసయ్య ,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణ మూర్తి సహకారంతో కర్లపాలెం మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు ,గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5000 ఇవ్వడం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాగిత విజయరాజు, మద్దిబోయిన బుల్లియ్య, మేకల విక్టరీయ్య,జోగి సురేష్, దాసరి రత్నరాజు,షేక్ జానిభాషా, సుభాని, దేవరంపాటి రవింద్ర ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులకు సంభందించి భూసమస్యలు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశవర్ధనరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని బోయమడుగుల పంచాయతీ వెంకటాయచెరువు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్డీవో కేశవర్ధనరెడ్డి,తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి పాల్గొన్నారు. నిర్వహించారు. ఈసందర్భంగా రెవెన్యూ పరిధిలో రైతుల భూసమస్యల మీద అదేవిధంగా దేవాదాయ భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ రైతులకు ప్రజలకు సంభందించి భూసమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభు త్వం మీభూమి మీహక్కుగా రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్న ట్లు అదేవిధంగా రైతులు తమ భూములకు సరైన పత్రాలు అందజేయాలని సక్రమంగా ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జి.కేశవర్ధనరెడ్డి, తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి, సర్పంచ్ బొట్లా చిరంజీవి, నాయకులు కె.వెంకటకొండయ్య, ఆవుల మహాలక్ష్మయ్య,వై.సీతారామయ్య, వీఆర్వో మాలకొం డయ్య, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, రైతులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన యువత



తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు నుండి మార్కాపురం ప్రధాన రహదారిలో గుంతలను బూడ్చిన తర్లుపాడు యువత తర్లుపాడు మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం నుండి మార్కాపురం వెళ్లే ప్రధాన రహదారి గుంతలను తలపిస్తూ నరక రహదారిగా మారిందని, ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని వాహనదారులు ఈ మార్గంలో వెళ్ళాలి అంటే అద్వానంగా ఉందని నూతన డబల్ రోడ్డు వేసేందుకు ఎన్ని ప్రభుత్వాలు మారిన కూడా ఇప్పటికి నోచుకోలేని పరిస్థితి నెలకొన్నది అని దుర్భరంగా రోడ్డు ఉందని తర్లుపాడు యువత బాలరాజు, పాదిలి కృష్ణ, షేక్ మాలిక్, శ్రీధర సుమంత్, కొండెబోయిన సునీల్, పోడతరపు మణి, మెండెం ప్రవీణ్, ఓబిలిబోయిన వేణు, రాచకొండా బాబు గ్రహించి తర్లుపాడు నుండి కమల స్కూల్ వరకు ఉన్న గుంతలను తలో ఒక రూపాయి వేసుకొని యువత సొంత ఖర్చుతో రహదారిలో గల గుంతలను బూడ్చారు దారిన వెళ్లే వాహన దారులు, ప్రజలు యువతని అభినందించారు ఇకనైనా ప్రజాప్రతినిధులు స్పందించి తర్లుపాడు నుండి మార్కాపురం డబల్ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## భూ ప్రకంపణలపై ఆందోళన వద్దు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు, తాళ్లూరు మండలాలో ఇటీవల భూ ప్రకంపణలు చోటు చేసుకున్నాయి. దీనితో ప్రజలు భయందోళనకు గురి అవుతున్నారు. ముండ్లమూరులో గత శనివారం భూ ప్రకంపణలు చోటు చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 3.1 నమోదు అయ్యింది. అప్పటినుండి వరసగా 8సార్లు భూ ప్రకంపణలు చోటు చేసుకున్నాయి. దీనితో ప్రజలు భయందోళన కు గురి అవుతున్నారు. దీని పై నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి.ఎస్.ఐ.ఆర్ శాస్త్ర వేత్తలను కోరింది. అందులో భాగంగా గురువారం ముండ్లమూరు మోడల్ స్కూల్‌లో భూప్రకంపణలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు శశిధర్, సురేష్, డిజస్టర్ మేనేజ్మెంట్ శాస్త్రవేత్త బస్వంత్ రెడ్డి, ఒంగోలు ఆర్.డి.ఒ లక్ష్మి ప్రసన్న, తహసీల్దార్ శ్రీకాంత్, పాల్గొని ప్రజలు అవగాహన కల్పించారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని శానంపూడి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శానంపూడి గ్రామానికి చెందిన తగరం గోపికృష్ణతో పాలపర్తి అమూల్య అనే యువతిని పెద్దల సమక్షంలో నవంబర్ 17వ తేదీన వివాహం జరిపించారు. వివాహం జరిగిన అతి తక్కువ కాలంలోనే భర్త గోపికృష్ణ, అత్త ఆదిలక్ష్మి, మామ కృపానందం కోడల్ని సూటి పోటి మాటలతో మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నారు. పెళ్లి అనంతరం వచ్చిన మొదటి పండుగ కూడా అత్తింటి వారు ఆమెను పుట్టింటికి పంపించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన యువతి బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రం భర్త గోపికృష్ణ ఇంటికి వచ్చేసరికి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులు హుటాహుటిన శానంపూడి గ్రామానికి చేరుకుని విగత జీవిగా పడి ఉన్నా కూతురుని చూసి తల్లడిల్లిపోయారు. అత్తమామల వేధింపులు కారణంగానే తమ కుమార్తె మృతి చెందిందని యువతి తల్లిదండ్రులు బంధువులు ఆరోపించారు. గురువారం ఉదయం యువతి తండ్రి పాలపర్తి చిరంజీవి ఫిర్యాదు మేరకు సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ హాజర్తయ్య, ఎస్సై బి.మహేంద్ర, తాసిల్దార్ టి.రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని యువతి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# కూటమి ప్రభుత్వంలో రైతు సమస్యలకు పరిష్కారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండలంలోని వెంకటాయచెరువులో జరిగిన గ్రామసభలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రతిష్టాత్మకంగా రైతుల భూసమస్యలు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామస్థుల సమక్షంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు రైతులు తమకు సంభందించిన భూసమస్యలను సంభదిత ఆధారాలు సమర్పించి అధికారుల దృష్ఠికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుంటారని రైతులు ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, సర్పంచ్ బొట్లా చిరంజీవి, టిడిపి క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, స్థానిక టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నేడు ఎస్టీ ప్రజలకు ప్రత్యేక గ్రీవెన్స్

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మేజర్ న్యూస్: జిల్లాలో ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ఎస్టీ లకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నేడు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ లో గ్రీవెన్స్ సెల్ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ ను జిల్లాలోని ఎస్.టి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ డిసెంబర్ 31న పంపిణీ



రేపల్లె మేజర్ న్యూస్: నూతన సంవ త్సరం జనవరి ఒకటో తేదీ న అందజేయాల్సిన వృద్ధులు వితంతువులు వికలాంగులు పెన్షన్ డిసెంబర్ 31వ తేదీ ఉదయమే పంపిణీ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కే సాంబ శివరావు తెలిపారు.. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అందుకు అనుగుణంగా ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీ ఉదయం 6 గంటల నుండి సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు...

## పట్టణ ఏఎస్ఐ దాసరి కొండయ్య మృతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణ పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న దాసరి కొండయ్య (59) రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. విధులు పూర్తిచేసుకొని అద్దే నివాసం చేరుకొని వ్యక్తిగత పని నిమ్మిత్తం బజార్ కు వచ్చే క్రమంలో త్రవ్వ కాలువ పక్క రోడ్డులో వస్తుండగా రోడ్డు ఎత్తుతగ్గులుగా ఉండటంతో వాహనం అదుపు తప్పి క్రింద పడి గోడకు గుద్దుకుని పడిపోవడంతో స్థానికులు చూసి పోలీస్ స్టేషన్ నందు తెలియపరిచారు. విధులు నిర్వహిస్తున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న ఆయన మృతి చెందారు. శివ పరీక్ష గది నందు భద్రపరిచి గురువారం మధ్యా హ్నం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మినుము పంట పరిశీలన




పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో మెట్ట ప్రాంతాలలో సాగుచేసిన మినుము పంటను పామూరు మండల వ్యవసాయ అధికారి కె.రాధా పరిశీలించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని చింతలపాలెం, మోట్రావులపాడు, అనుమలకొండ గ్రామాలలో పొలం పిస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మినుము పంట కోత దశలో ఉండటం వలన కురిసిన వర్షానికి నష్టపోయామని రైతులు వ్యవసాయాధికారి రాధా ముందు మొరపెట్టుకున్నారు. నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. తోటల ను పరిశీలించిన జాబితాను జిల్లా అధి కారులకు పంపడం జరుగుతుందన్నారు.

## డాగ్ స్క్వాడ్‌తో వాహనాలు తనిఖీ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు టోల్ ప్లాజా వద్ద గురువారం ఉదయం సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది డాగ్ స్క్వాడ్‌తో పలు వాహనాలను తనిఖీ చేశారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలలో దూర ప్రాంతాల నుండి పలు వాహనాలలో భారీ లగేజ్‌తో వస్తున్న ప్రయాణికులను వాహనాలు ఆపి ప్రయాణికుల వద్దనున్న లగేజీని డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా డాగ్ స్కాడుతో వాహనాలు తనిఖీలు నిర్వహించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## ఎల్లమ్మతల్లి దేవస్థాన నిర్మాణానికి కాసు చారిటబుల్ ట్రస్టు భారీ విరాళం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కాట్రగుంట పంచాయితీ వెంగళపల్లి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మతల్లి ఆలయ నిర్మాణానికి కాసు చారిటబుల్ ట్రస్టు తరఫున భారీ విరాళం అందజేశారు..గురువారం మండలంలోని బచ్చలకూరపాడు పంచాయితీ కాసు ఎస్టేట్ లో కాసు చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ కాసు వెంకటేశ్వరరెడ్డి (యు.ఎస్.ఎ)ను వెంగళలపల్లి గ్రామస్థులు కలిసి ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. అందుకు స్పందించిన వెంకటేశ్వరరెడ్డి ఎల్లమ్మతల్లి ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని వెంటనే లక్ష వెయ్యి నూట పదహరు రూపాయలను గ్రామస్థులకు అందజేశారు.తాము అడిగిన వెంటనే ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందించిన కాసు చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాట్రగుంట పంచాయితి ట్రస్టు సభ్యులు రాజాల రామిరెడ్డి, వెంగళపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో దొంగ అరెస్ట్

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తాళం వేసిన షాపులలో దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని గురువారం అదుపులోనికి తీసుకున్నట్లు సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ హాజరత్తయ్య ఓ ప్రకటన ద్వారా తెలిపారు. స్థానిక కందుకూర్‌రోడ్‌లోని షేక్ ముజీబ్ పాత ఇనుప దుకాణంలో దొంగతనం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు శ్రీకాకుళం జిల్లా పద్మనాభరానికి చెందిన జి ప్రవీణ్ కుమార్ నిందితుడిగా గుర్తించారు. నిందితున్ని బుధవారం సాయంత్రం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో అదుపులోనికి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. కనిగిరి కోర్టులో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. కేసులో ప్రతిభ కనబరిచిన సీఐ హాజరతయ్య, ఎస్సై బి.మహేంద్ర, ఏఎస్ఐ మహమ్మద్ బాషా, తిరుపతి స్వామి, సుమన్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన తెలిపారు.

### భూ సమస్యల పరిష్కారం కోసమే

# రెవెన్యూ సదస్సులు: తహసీల్దార్




మర్రిపూడి, మేజర్ న్యూస్: రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తాసిల్దార్ జ్వాలా నరసింహారావు అన్నారు. గురువారం మండల మర్రిపూడి తహ సిల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, రెవిన్యూ పరమైన ఎలాంటి భూ సమస్యలకు ఈ గ్రామ సభలో పరిష్కరించేందుకు వీలు కలుగుతుందన్నారు. విజయవాడ వయా బెంగళూరు నూతన రహదారిలో భూములు కోల్పోయిన రైతులకు రికార్డులు ఆధారంగా న్యాయం చేస్తానన్నారు,గ్రామ సభలో అర్జీ పెట్టుకున్న ప్రతి రైతుకి ప్రభుత్వ పరమైన ఫీజు లేకుండానే ఉచితంగా సేవలు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమాన్ రెడ్డి, డిప్యూటీ, ఎండోమెంట్ శాఖ ఈవో లీలాకృష్ణ, తాసిల్దార్ నాగరాజు, ఆర్ఐ భక్తుల శ్రీనివాసులు, విఆర్ఓ బడే సాహెబ్, సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాళ్లపాడు ప్రాజెక్ట్ ఆయకట్టు సంఘం అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, నాయకులు సొంపల్లి మనోహర్, ఉమ్మనేని సుబ్బారావు, పారా బుచ్చయ్య పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపు పాపం జగన్మోహన్ రెడ్డిదే



కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యుత్ ఛార్జీల పెంపు పాపం జగన్మోహన్ రెడ్డిదేనని తెలుగు దేశంపార్టీ పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆరోపించారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులుతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షోభాలు సృష్టించి ప్రజలను కష్టాల పాలు చేయడం, వాటిని చూసి పైశాచిక ఆనందాన్ని పొందడం జగన్ నైజం అన్నారు .తన ఐదేళ్ల పాలనలో ఇలాంటి ఎన్నో పైశాచిక ఆనందాలు పొందాడని విమర్శించారు. ఇలా తన వికృత చేష్టలతో విద్యుత్ రంగాన్ని కూడా సంక్షోభంలోకి నెట్టేశాడని అన్నారు. 13 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని వేశాడని తెలిపారు. అవకతవకలు, అవినీతితో విద్యుత్ రంగాన్ని కకావికలం చేశాడన్నారు. ఈ నిజాలన్నిటిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ధర్నా చేయడానికి సిగ్గు లేకుండా సిద్ధమయ్యాడని దుయ్యబట్టారు. తుగ్లక్ లాంటి జగన్ చర్యలను తిప్పికొట్టడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జగన్ అవినీతి అసమర్థత వల్లే 2019-24 వరకు రూ.1,29,000 కోట్ల విద్యుత్ భారాలు ప్రజల పై పడ్డాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు తిరుపాలు, వాజిదా అరుణ, పార్వతి ఉన్నారు.

# రెండు న్యూడెమోక్రసీ పార్టీల కలయిక సభలను జయప్రదం చేయండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: విప్లవోద్యమంలో ఏర్పడిన చీలికలను నివారించి, ఐక్యతను సాధించే కృషిలో భాగంగా 2013లో చీలిన రెండు పార్టీలు ఐక్యత దిశలో ఈ నెల 28న హైదరాబాద్‌లో విలీన సభను ఏర్పాటు చేస్తున్నామని దానిని జయప్రదం చేయమని సిపిఐ(ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. రెండు న్యూడెమోక్రసీలు విలీనంపై ఒంగోలు లోని మాదాల నారాయణస్వామి భవన్లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విప్లవకారులు పార్లమెంటరీ పంథాని తిరస్కరించి ప్రజా పందాని స్వీకరించి అనన్యమైన త్యాగాలు చేశారన్నారు. ఆదివాసీల హక్కుల కోసం భూమి కోసం పోరాడి ఏడు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారనీ గుర్తు చేసారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు కార్మికులు అన్ని వర్గాల ప్రజానీకం విశాల ఐక్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు కొంగర నరసింహ, అరుణోదయ సాంస్కృతి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్నా, కోడూరి హనుమంతరావు హరిబాబు, మోహన్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలపై దిశానిర్దేశం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండ పాలెం నియోజకవర్గంలోని పార్టీ ఆఫీసులో మండల బూత్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజిల్లా బూత్ కమిటీల ఇంచార్జీ యస్‌కె బాజీ పాల్గొని మండలంలోని మండల అధ్యక్షులకు కమిటీ, బూత్ కమిటీలను ఎలా ఎంపిక చేయాలి అనే దానిపై బూత్ కమిటీల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ రవిశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యస్.శ్రీనివాస్, వై.పాలెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి ఎనుముల నాగేశ్వర రావు, జిల్లా ఉపాధ్యాక్షులు జి.సత్యన్నారాయణ, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ బొచ్చు మల్లారెడ్డి, నియోజకవర్గ ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, పెద్దదోర్నాల బిజెపి మండల కన్వీనర్ సురవరం గండి వీరారెడ్డి పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## బధిరుల పాఠశాలలో అన్నదానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్.కె.ఆర్., బదిలీల పాఠశాలలో అన్నదానం కార్యక్రమాన్ని చీమకుర్తి సాయి బాబా మందిరం, ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయి పాద సేవకులు యర్రగుంట్ల. లక్ష్మీనారాయణ, హరిత దంపతుల తనయుడు నిఖిల్‌సాయి పుట్టినరోజు సందర్భంగా ఈఅన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో ఎర్రగుంట్ల వెంకటేశ్వర్లు, భార్య అన్నపూర్ణమ్మ, వివేక చౌదరి, సాయిబాబా మందిరంట్రస్ట్ సభ్యులు మావిల్లపల్లి వెంకటేశ్వర్లు, చదలపాక. ప్రసాదరావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.అంజిరెడ్డి, సాయిబాబా దేవస్థానం అర్చకులు వి.వెంకటాచార్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన లాల్ ఫౌండేషన్



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక నగర పంచాయితీ లోని నేతపాలెం లో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని పొదిలి లాల్ ఫౌండేషన్ వారు ముగ్గురు నిరుపేదలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థికసాయం అందించారు. ప్రతి సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా ముగ్గురు నిరుపేద కుటుంబాలను గుర్తించి సాయం అందించడం అనవాయితీ. ఒక్కొక్కరికీ ఐదువేల రూపాయల చొప్పున పదిహేను వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. లాల్ ఫౌండేషన్ తరపున షేక్ ఖాదర్ బాషా అందించారు. అది సాయం అందించిన లాల్ ఫౌండేషన్ సభ్యులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండి అశోక్, అరిక రాము, బద్దిపూడి హాజరత్, నేతపాలెం యూత్, సంఘస్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం




పొదిలి, మేజర్‌న్యూస్: రెవెన్యూ గ్రామ సదస్సుల ద్వారా భూ సమస్యలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే వీలుందని తాసిల్దార్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కుంచేపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మార్వో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వయంగా ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి.ఎన్.ఎస్.ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్, మండల టిడిపి యువ నాయకులు రామిరెడ్డి గ్రామప్రజలు, రైతులు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్వశక్తితో ఎదిగిన వంగవీటి రంగా

**అన్ని వర్గాల ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన రంగా**

**రాధాకు అద్భుతమైన భవిష్యత్తు: ఎమ్మెల్యే ఏలూరి**

**రంగాకు కులాన్ని ఆపాదించవద్దు: వంగవీటి రాధా**

**ఎమ్మెల్యే ఏలూరి, రాధాలకు ఘన స్వాగతం**

**సోపిరాలలో అట్టహాసంగా రంగా కాంస్య విగ్రహావిష్కరణ**

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం గ్రామంలో సోపిరాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా 10 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథులుగా వంగవీటి రాధా, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. తొలుత గ్రామ శివారులో ఎమ్మెల్యే ఏలూరి వంగవీటి రాధాలకు ఘన స్వాగతం పలికారు. భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీగా గ్రామంలోకి ఆహ్వానించారు. గ్రామస్తులు ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహాన్ని వంగవీటి రాధా, ఎమ్మెల్యే ఏలూరిలు ప్రారంభించారు. ప్రజల హర్షధ్వానాల మధ్య రంగా విగ్రహావిష్కరణ జరిగింది. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 20 లక్షల వ్యయంతో బస్ షెల్టరును ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ టిఎస్ఆర్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో వంగవీటి రంగా మాట్లాడుతూ నా తండ్రిని కులమతాలకతీతంగా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు. వంగవీటి రంగా ప్రజలకు దూరమై మూడున్నర దశాబ్దాలు దాటినా కూడా నేటికీ రాష్ట్రం నలుమూలలా రంగా పేరుతో కార్యక్రమాలు చేయడం అన్ని వర్గాల ప్రజలకు ఆయన చేసిన ప్రజా సేవ కారణమన్నారు. రంగా విగ్రహావిష్కరణతో అందరికీ బాధ్యత పెరిగిందని అందరూ కలిసి



ఐక్యంగా ముందుకు కదిలి రంగా ఆశయ సాధన దిశగా పని చేయాలన్నారు. మీ అభిమా నానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. రంగా విగ్రహావిష్కరణకు కృషి చేసిన ఎమ్మెల్యే ఏలూరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రంగా అంటేనే పోరాటానికి దిక్సూచి, పేదల పాలిట పెన్నిధి అన్నారు. రంగా ఒక కులానికి సంబంధించిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ప్రజల



మదిలో నిలిచారన్నారు. వంగవీటి మోహన రంగా కుల, మతాలకతీతంగా పేదల కోసం అండగా నిలిచారన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వంగవీటి మోహనరంగా అన్నారు. రంగా తనయుడిగా రాధాకృష్ణ తండ్రి ఆశయాల కోసం పని చేస్తున్నారన్నారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్నా సమాజం పట్ల అంకితభావంతో పెరిగారని సమస్య ఎక్కడ ఉంటే ఆయన అక్కడ నిలిచి ప్రజలకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. రాధ చాలా సౌమ్యుడని, ఏది ఆశించకుండా ఆయన తండ్రి పేరు ప్రఖ్యాతలను పెంపొందించేలా రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రాధాకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని పదిమందికి ఉపయోగపడాలంటే రాజకీయ నేపథ్యంలోనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా కేబిటి కన్వీనర్ దాసరి రాము, కాపునాడు జాతీయ అధ్యక్షులు గల్లా సుబ్రహ్మణ్యం, గాదె వెంకటేశ్వరరావు, ఆకుల తిరుమలరావు, ఉగ్గిరాల సీతారామయ్య, జనసేన నేత ఆమంచి స్వాములు, పొగడ దండ రవికుమార్, గోపాలకృష్ణ, తిరుమల శెట్టి శ్రీహరి ,పోద వీరయ్య, నాయుడు హనుమంతరావు, తోటకూర వెంకట్రావు, నాగిశెట్టి బ్రహ్మయ్య, సుబ్బారావు, నరహరి శ్రీను, రాఘవయ్య, జయరావు, సందు శీను, చిరంజీవి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## టిజీ వెంకటేష్ మనవరాలి వివాహ వేడుకలో ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు టి.జి.వెంకటేష్ మనవరాలి వివాహ వేడుకల్లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశ్వీరదించారు. వివాహానికి విచ్చేసిన కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, మెగాస్టార్ చిరంజీవిలు మాగుంటను అప్యాయంగా పలకరించారు.

## నూతన డిఎంహెచ్‌వోను కలిసిన బి.వి.సాగర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ టి.వెంకటేశ్వర్లును హెల్ప్ స్వచ్ఛంద సంస్థ (పి.యూ) హెచ్ఐవి ఎయిడ్స్ విప్రివెన్షన్ యూనిట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి. సాగర్ మర్యాదగాపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన సమీకృత వ్యూహం (దిషా) సమన్వయంతో హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన, నియంత్రణ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వ అందిస్తున్న వైద్యసేవలు, చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. హెచ్ఐవి బాధితుల పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# అర్జీదారుల్లో ఆనందం నింపుతాం: కలెక్టర్ అన్సారియా

మార్కాపురం, మేజర్‌న్యూస్: రెవెన్యూ సదస్సులో వచ్చే ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం మార్కాపురం మండలం, బోడపాడు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సునకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డితో కలసి హాజరై భూ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత సమస్యల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఏ రోజు ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందో షెడ్యూల్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఆయా గ్రామ ప్రజలకు రెవెన్యూ సదస్సు నిర్వహణపై తెలియచేయడం జరుగుతుం



దన్నారు. ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించి న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ఎంతో విజయవంతంగా నిర్వహింపబడు చున్నవన్నారు. బోడ పాడు గ్రామాల్లో ఈ రోజు జరిగిన రెవెన్యూ సదస్సులో సుమారు 80 దరఖాస్తులు రాగా ఏ అర్జీ పరిశీలించినా కొన్ని ఏళ్లగా పరిష్కారం కానీ సమస్యలేనని, వీటిలో సుమారు 95 శాతం సమస్యలకు పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. నిజమైన హక్కుదారునికి శాశ్వత పరిష్కారం చూపడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### గృహ నిర్మాణ కాలనీ సందర్శన

అనంతరం జిల్లా కలెక్టర్ మార్కాపురం మున్సిపల్ పరిధిలోని చెన్నరాయునిపల్లిలోని గృహ నిర్మాణ కాలనీని సందర్శించి గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. త్వరగా ఇళ్లు నిర్మించుకునేలా సంబంధిత లబ్దిదారులను చైతన్యపరిచి త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, తహశీల్దార్ చిరంజీవి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గురువారం పలు శుభ కార్యాలయల్లో పాల్గొన్నారు. నగరంలోని 19వ డివిజన్ కెఎంఎస్ స్కూల్‌లో కొలకలూరి ప్రభాకరరావు కుమార్తె ఓణిల వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఒంగోలు నగరంలోని 35వ డివిజన్ నందు అబ్బూరి వెంకటేశ్వర్లు మనమరాలు ఓణిల పాల్గొన్నారు. బృందావనం ఫంక్షన్ హల్‌లో కాట్రగడ్డ వెంకటేశ్వర్లు కుమారుని వివాహంలో పాల్గొన్నారు.

## వంగవీటి ఆశయాలను కొనసాగించాలి

### 36వ వర్ధంతిలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: విలువులతో కూడిన రాజకీయాలు వంగవీటి మోహన్ రంగా సొంతమని, ఆయన రాజకీయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. కాపు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో కీశే వంగవీటి మోహన రంగా 36ర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రామ్‌నగర్ రంగా సెంటర్ నుండి బైక్ ర్యాలీ బండారు మదన్ జెండా ఊపి ప్రారంభించారు.



ముఖ్యఅతిథిగా హాజరైన దామచర్ల రామ్‌నగర్ రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. నాయ కులు బండారు మదన్, ఏ.పి రాష్ట్ర యమ్.పి.టి.సి సంఘం అధ్యక్షుడు ఆకు పాటి వెంకటేష్, కాపు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు నారపుశెట్టి రామమోహన్, కాపు సంఘం ప్రధాన కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, కాపు నాయకులు చింతపల్లి నారా యణ, మేకల నారాయణ, లింగిశెట్టి సుబ్బారావు, చెన్నంశెట్టి శివ, బడే విజయ్, పాతాళపు కృష్ణమూర్తి, చిట్టెం అంకంబాబు, శ్రీనివాసరావు, నరహరి సాంబయ్య, రాయని సుధాకర్, పగిడి రాములు, అయినా బత్తిన గోపి కృష్ణ, కుంచాల బాల సుబ్రమణ్యం, శనగల కిరణ్, పాలెం బబులు, శ్రీపతి పేరయ్య, మిరియాల శ్రీనివాసరావు, మిరియాల వెంకటేశ్వర్లు, లింగిశెట్టి బ్రహ్మ నాయుడు,రావెళ్ళ రాఘవ,రావెళ్ళ ఆంజనేయులు నివాళులు అర్పించారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాలు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతజయంతి ఉత్సవాలను గురువారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెదమస్తాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండు కూడలివద్ద సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ కార్మికుల కర్షకుల పేదప్రజల ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని దేశంలో సమసమాజ స్థాపనకు కృషిచేసినట్లు సీపీఐ శతజయంతి ఉత్సవాలు గర్వంగా జరుపుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 28న మండల ఎపిటీఎఫ్ సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల సమావేశం ఈ నెల 28వతేది శనివారం సాయంత్రం సి.ఎస్.పురంలోని మెయిన్ పాఠశాల నందు జరుగునని మండల ఎపిటీఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తోట శ్రీనివాసులు, జె.యస్.ఆనం దబాబు తెలిపారు. ఈ సమావేశం నందు టిఐ యస్ ఫారంలు, ఇన్ కం ట్యాక్స్ ఫారాలు భర్తీలు ఇతర విషయాల మీద సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు,టిఐఎస్, ఇంకమ్ టాక్స్ ఫారాలపై శిక్షణ కార్యక్రమం తదితర సమస్యలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందని మండలంలోని ఉపాధ్యాయులు సమావేశానికి తప్పనిసరిగా రావాలని ఎపిటీఎఫ్ నాయకులు తెలిపారు.

## భూకంపాలపై భయపడొద్దు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో సంభవించిన భూకంపాల వలన ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని గురువారం మండల ఎంపీడీవో కార్యాలయంలో తాసిల్దార్ సంజీవరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ శాఖ సంబంధించిన ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ బస్వంత్ రెడ్డి అన్నారు. అలాగే జాతీయ జియో ఫిజికల్ రీసెర్చ్ సంస్థ అధికారి డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ మండలాల్లో మూడు పాయింట్లు మాత్రమే భూమి స్తంభించిందని, 5 పాయింట్స్ చేరితేనే భయపడాలి అని అన్నారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ పక్కనే ఉన్న అద్దంకి గుండ్లకమ్మ నదీ ప్రవాహ వలన ఇలా జరుగుతుందని ప్రజలు భయపడాల్సి పనిలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారి ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, తాళ్లూరు మండల తాసిల్దార్ సంజీవరావు, ముండ్లమూరు తాసిల్దార్ శ్రీకాంత్, డిటి ఇమ్మానుయేల్ రాజ్, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయతీ పార్వతీపురం పరిధి లోను తెలుగు దేశం మహిళా కార్యకర్త సైకం ఆదిలక్ష్మి(49) అనారోగ్యం కారణంతో చనిపోవడం జరిగింది. మహిళా కార్యకర్త మరణవార్త వినిచింతిస్తూ ఆమె మట్టిఖర్చుల నిమిత్తం చీరాల శాసనసభ్యులు మద్దలూరి మాలకొండయ్య వారి కుటుంబానికి సహాయార్థంగా రూ.5వేలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట పంచాయతీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉమ్మిటి శివశంకరరావు, బూత్ కన్వీనర్లు షేక్ కరీమున్, గడ్డం కృష్ణ ప్రసాద్, బైన మల్లికార్జున వర్మ, కోల రజిని, తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# కార్మికుల సమస్య పరిష్కారమయ్యే వరకు నిద్రపోదు సిపిఐ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సిపిఐ పార్టీ అనేక సమస్యల కోసం అహర్నిశలు పనిచేస్తూ ఉంది రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటాలు చేసి వాటన్నిటిని నెరవేర్చే వరకు నిద్రపోకుండా అనునిత్యం కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్డి భాగ్య శ్రీధర్. బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ జిల్లా కార్యాలయం నందు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ శతజయంతి వారోత్సవాన్ని నిర్వహించి జెండా ఆవిష్కరించారు సిపిఐ సీనియర్ నాయకులు జెల్డి భాగ్య శ్రీధర్. నియోజకవర్గ కార్యదర్శి బక్క రామకృష్ణారెడ్డి అంబేద్కర్ సర్కిల్ వద్ద, పట్టణ కార్యదర్శి ముత్తిరెడ్డి శ్రీనివాసరావు సంజీవ్ గాంధీ కాలనీ వద్ద శతజయంతి ఉత్సవాలు జరుపుకొని జండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఐ పార్టీ నీటి సమస్యపై పోరాడి ప్రాణాలు అర్పించి మరి నాగార్జున సాగర్ డాం నిర్మాణానికి పునాదులు వేసిందని, కార్మికుల కోసం పోరాడి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సాధించిందన్నారు. ఆనాటి బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా దేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం మహెూజ్వల పోరాటాల కేతనంగా, కార్మికవర్గ సైద్ధాంతిక శక్తిగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది. 1917 అక్టోబరు రష్యా విప్లవం స్ఫూర్తితో 1925 డిసెంబరు 26 న కాన్పూరులో కమ్యూనిస్టు పార్టీ పురుడు పోసుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వం´రావు, ఆట్ల పోలిరెడ్డి, కృష్ణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

## సిపిఐ శతజయంతి వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతి వేడుకలు గురువారము అంగరంగ వైభవంగా నిర్వహించారు. దర్శి నగర పంచాయతీ గుజ్జుల సరళాదేవి భవనము వద్ద సిపిఐ జెండాను సీనియర్ నాయకుడు బోడాల వీరాంజనేయులు ఆవిష్కరించగా సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ కేకును ముండ్లమూరు మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి సుంకర అంజిరెడ్డి కేకును కట్ చేసి సిపిఐ పార్టీ సభ్యులకు, ఏఐటియుసి అనుబంధ కార్మికులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగాజిల్లా సిపిఐ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు బోడాల వీరాంజనేయులు, దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబులు మాట్లాడుతూ 1925 సంవత్సరం డిసెంబర్ 26వ తేదీ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భ వించిందని అప్పటి నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి ఏరియా సిపిఐ పార్టీ నాయకులు జూపల్లి కోటేశ్వరరావు,సిపిఐపార్టీ దోన కొండ మండల కార్యదర్శి సిహెచ్. గురుమూర్తి.దర్శి మండల నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, కల్లూరి పెద్ద ఆంజనేయులు, ఆర్ కరుణానిధి,బత్తుల రామయ్య, రామాంజి యాదవ్, సిపిఐ పార్టీ సభ్యులు, మరియదాసు, ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటికి మోహనరంగాకు ఘన నివాళులు




రేపల్లే, మేజర్‌న్యూస్: స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నేతల ఆధ్వర్యంలో వంగవీటి మోహన్రంగా 36వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత, బడుగు, బలహీనవర్గాల సమస్యలపై నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు రంగా అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా విజయవాడలో ఉన్న కార్మికుల సమస్యలపై పోరాడిన యోధుడని గుర్తు చేసుకున్నారు. భూమి లేనివారికి భూ పంపిణీ, చెయ్యాలని, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం పోలీసు క్రూరత్వానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు చేశారని చెప్పారు. రంగా తన రాజకీయ జీవితంలోఎక్కువ భాగం సామాజిక న్యాయ సమస్యలపై దృష్టి సారించారని చెప్పారు. విజయవాడలోని గిరిపురం నివాసితులకు భూ పట్టాలు పంపిణీ చేయాలని వాదించిన మహా నేత అని వంగవీటి అని కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పట్టాభి రామారావు, చెన్నుపల్లి వారి పాలెం సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య, మాజీ కౌన్సిలర్ గూడవల్లి బాబురావు, డొక్కు బుజ్జి,బిజెపి నాయకులు రామరాజు, పిన్ని సాంబశివరావు,తెలుగుదేశం జనసేన,బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ నిరుపేదలు నివేశన స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: పట్టణ నిరుపేదలు నివేశన స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు భూమి లేని నిరుపేదలు నివేశన స్థలాల కొరకు సచివాలయాలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించిందని చెప్పారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో అర్హులైన లబ్ధిదారులు సంబంధిత సచివాలయాలకు వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టణ నిరుపేదలకు రెండు సెంట్లు గ్రామీణ ప్రాంత నిరుపేదలకు మూడు సెంట్లు నివేషణ స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం దరఖాస్తుల ఆహ్వానిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సొంత ఇల్లు లేని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పట్టణంలోని పారిశుద్ధ కార్మికులకు ప్రజలు సహకరించాలని సూచించారు రోడ్లపై చెత్తను వేయకుండా ఉండాలన్నారు పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చి చెత్తన సహకరిస్తారని చెప్పారు. చెత్త సేకరణకు వచ్చినప్పుడు మాత్రమే ఇళ్లల్లో ఉన్న వ్యర్థాలను వారికి వేయాలని రోడ్లపై వేయకూడదని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ మెరుగుపరిచే చర్యల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. రక్షిత తగునీటి సరఫరా కూడా ఎటువంటి అంతరాయం లేకుండా పట్టణ ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు పారిశుధ్య నివారణకు కృషి చేయాలని కోరారు.

## ఘనంగా రఫీ పుట్టినరోజు వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎంవిరాజుపాలెంలో టీడీపీ పార్టీ బాపట్ల నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రఫీ పుట్టినరోజు వేడుకలు మాజీ ఎంపీటీసీ గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు రఫీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిమల్లా,షేక్ మస్తాన్,షేక్ సుభని, రాజా,నాసిర్,భాష తదితరులు పాల్గొన్నారు

## బహిరంగంగా మద్యం తాగితే కఠిన చర్యలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ జివి చౌదరి హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, సమస్యలు సృష్టిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని ఎస్పి ఆదేశాలు మేరకు బల్లికురవ పోలీస్ సిబ్బంది గురువారం మండలంలో దాడులు నిర్వహించారు. బల్లికురవ బస్ స్టేషన్ వద్ద ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న నలుగురు మందు బాబులపై కేసులు నమోదు చేశారు.

## క్రీడాకారులకు సన్మానం



దర్శి, మేజర్‌న్యూస్: 'ప్రపంచ బాక్సింగ్ దినోత్సవం' సందర్భంగా క్రీడాకారులును దర్శి మానవత స్వచ్ఛంద సంస్థ సన్మానుంచింది. 1951వ సంవత్సరంలో స్థాపించబడి, సుమారు 1200 మంది విద్యార్థులతో ఎంతో చరిత్ర కలిగిన దొనకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపేదలైన ప్రెస్లీ,చం ద్రశేఖర్ అనే విద్యార్థిని,విద్యార్థి క్రీడలలో జాతీయ స్థాయికి వెళ్ళారు. వారి ప్రతిభాపాటవాలను ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నలుమూలలా దొనకొండ గురించి చర్చించుకుని గర్వపడే స్థాయికి తీసుకొ చ్చినందుకు, దర్శి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ దేవతి వరప్ర సాదు,సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాస రెడ్డి వ్యక్తిగతంగా పాఠశాలలో వీరికి అభినందన సభ ఏర్పాటుచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మానికి పిజికల్ డైరెక్టర్ నర్సింహారావు అధ్యక్షత వహించగా విద్యార్థులు, ఉపాధ్యాయు లు, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సాయిబాబా దేవస్థానంలో గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. సాయిబాబాకు పంచామృత అభిషేకాలు, కాగడ హారతి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భక్తులకు అన్నదాన వితరణ జరిగింది. ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కమిటీ అధ్యక్షులు దేవకీ సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, చెంచులు, మండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పర్యవేక్షించారు.